విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ప్రభుత్వ ఆస్తులు నిరుపయోగమౌతున్నా పట్టించుకోరా?

విశాలాంధ్ర, అవనిగడ్డ : ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల రెవెన్యూ అధికారికి ఎన్నో సంవత్సరాలు సేవలు అందించి నేను తిరగలేను బాబూ అంటూ 4,5 సంవత్సరాలుగా రెవెన్యూ కార్యలయంలో మూలపడిన అధికారులు ఆ వాహనంపై నేటి వరకు కన్నెత్తి చూసిన పాపం కూడా లేదు. అప్పుడే ఆ వాహనాన్ని బహిరంగ వేలం నిర్వహిస్తే కొంతలో కొంతైనా ప్రభుత్వాన్ని ఆదాయం చేకూరేది. నీటి సరఫరా విభాగం లో కొన్ని సంవత్సరాల పాటు ఎన్నో గ్రామాలకు మంచి నీటి సరఫరా అందించి గత 6 సంవత్సరాలుగా ట్రాక్టర్ మూలకు చేరిన ఆ విధంగా అధికారులు దానిపై దృష్టి పెట్టలేదు. ఆ వాహనంలో పనికి వచ్చే వస్తువులను దొంగిలించుకుపోతున్నారు. అధికారులు మాత్రం దృష్టి పెట్టడం లేదు. రాజుల సొమ్ము రాళ్ళ పాలు అన్నట్టుగా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించేందుకు మాత్రం ఏ అధికారి దృష్టి పెట్టకపోవడంతో అధికారులు పలువురు విమర్శలను ఎదుర్కొవలసి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖలకు చెందిన అధికారులు వాహనాలపై దృష్టి పెట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని కోరుతున్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర, అవనిగడ్డ : ఈ నెల 18న జరిగే మహాశివరాత్రి ఏర్పాట్లపై అర్చక స్వామి, చైర్మన్ లతో ఆలయ ఈవో పి.సీతారామయ్య ఆదివారం సమీక్షించారు. పాత ఎడ్లంక లో బాల కోటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి నిర్వహించనున్నారు.

వైభవంగా జ్యోతిర్మహోత్సవాలు

విశాలాంధ్ర, పెడన : పట్టణంలో దేవాంగ కులస్తుల ఆరాధ్య దేవత శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతిర్మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుచున్నాయి. శనివారం రాత్రి జ్యోతి ప్రజ్వలన, ఊరేగింపు, నారసాలు ,అలుగు సేవ నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అలుగు సేవ చూసేందుకు భక్తులుపెద్ద ఎత్తున తరలి రావడంతో పట్టణం కెక్కిరిసిపోయి ంది. ఉమ్మిటి ప్రభాకరరావు కుమారి దంపతులచే పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పెడన మున్సిపల్ చైర్ పర్సన్ బళ్ళ జ్యోత్స్నా రాణి, గంగయ్య దంపతులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి రైల్వే గేటు మూసివేత

విశాలాంధ్ర, పెడన : పెడన-మచిలీపట్నం రహ దారిపై స్థానిక పోలీసు స్టేషన్కు సమీపంలో ఉన్న రైల్వే గేటును సోమవారం ఉదయం 7 నుంచి 8వ తేదీ రాత్రి 7గంటల వరకు మూసివే యనున్నట్లు మచిలీపట్నం రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాక్ మరమ్మతుల కారణంగా మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. వాహనాలను బైపాస్ మీదుగా మళ్లించను న్నట్లు ఎస్సై వి.రవిచంద్రకుమార్ చెప్పారు.

సింధూ స్నానానికి భారీగా భక్తులు

విశాలాంధ్ర-కోడూరు : మండల పరిధిలోని హంసలదీవి సాగర సంగమం,సముద్ర తీరం వద్ద మాఘ పూర్ణమ సందర్భంగా పుణ్య స్నానాలు అచరించటానికి ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రలనుండి భారీగా భక్తులు విచ్చేసారు.సముద్ర తీరం అంత జనసందోహంతో జనసముద్రంగా మారింది.ఈ పుణ్య స్నానాలు స్థానిక అవనిగడ్డ శాసన సభ

మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు 98 మంది

విశాలాంధ్ర, కూచిపూడి: మొవ్వ మండలం నుంచి నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు ఆదివారం 98 మంది 8వ తరగతివిద్యార్థులు తరలి వెళ్లారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవిద్యార్థిని విద్యార్థులకు 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉపకార వేతనాలు ప్రభుత్వం అందజేస్తుంది. మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి 34 మంది, కూచిపూడి సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి 8 మంది, నిడుమోలు హై స్కూల్ నుంచి 11 మంది, కోసూరు హై స్కూల్ నుంచి 15 మంది, పెదముత్తేవి శాఖ ఓరియంటల్ హై స్కూల్ నుంచి 6గురు, కాజ హైస్కూల్ నుంచి13 మంది, పర్సనల్ హై స్కూల్ నుంచి ఇద్దరు, భట్లపెనుమర్రు హై స్కూల్ నుంచి ముగ్గురు, చిన ముత్తేవి హై స్కూల్ 6గురు విద్యార్థులు తరలి వెళ్లారని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కాగా వీరిలో కొందరికి మచిలీపట్నం కేంద్రం కాగా మరికొందరికి ఉయ్యూరు కేంద్రంలో పరీక్షలు రాయడానికి కేటాయించారు.

సంగీత కళాకారిణికి సత్కారం

విశాలాంధ్ర, కూచిపూడి: సంగీత యువ కళాకారిణి వై రాధిక (విజయవాడ) ను మొవ్వ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో దేవాదాయ ధర్మాదాయశాఖ కార్య నిర్వహణ అధికారి ఎస్ వి సుబ్బారావు ఘనంగా సత్కరించారు. శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్షేత్రయ్య ఆరాధనోత్సవాలలో తన గాత్రమాధుర్యంతో ఓలలాడించి క్షేత్రయ్య పదాలు ఆలపించిన ఆమెను శాలువాతో పుష్పగుచ్చాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అర్చక స్వాములు దేవి సీతారామ హనుమ, దీని వంశీ మోహన్ గ్రామ ప్రముఖులు మండవ కోటేశ్వరరావు, మండవ పిచ్చేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలక్ష్మి కామేశ్వరమ్మ సన్నిధిలో విశేష పూజలు

విశాలాంధ్ర,పమిడిముక్కల: మండలంలోని కూడేరు గ్రామంలో కొనసాగుతున్న శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన ఆదివారం దేవాలయప్రాంగణం కావూరి వారి ఆడపడుచులతో సందడిగా మారింది. దూరప్రాంతాలలో స్థిరపడిన ఆడపడుచులు పూజా కార్యక్రమాలలో పాల్గొనటానికి తమ కుటుంబ సభ్యులతో తరలిరావడంతో గ్రామం కళకళ లాడింది. కావూరి వారి ఆడపడుచులు అందరికి వయస్సు తారతమ్యం లేకుండా అలంకారాలు చేసి అక్కల ముత్తైదువుల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ గణపతి హెూమం మంగళ వాయిద్యాలు నడుమ వేద పండితుల సహకారంతో నిర్వహించారు.

ఆదర్శనీయురాలు లలితాదేవి

వర్ధంతి సభలో నేతల ఘన నివాళి

విశాలాంధ్ర, మచిలీపట్నం: సీపీఐ ఉన్నతికి, పేదల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి మోదుమూడి లలితాదేవి అని ఆ పార్టీ నాయకురాలు దేవభక్తుల నిర్మల అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం లలితా దేవి 25వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేటి యువతకు లలితా దేవి ఆదర్శనీయురాలని పేర్కొన్నారు. మహిళల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని ఆమె గుర్తు చేశారు. పార్టీ ఆదేశానుసారం తన భర్త శ్రీహరిరావుతో మచిలీపట్నం వచ్చి జిల్లా కేంద్రం అవడంతో అనేక ఉద్యమాలకు శ్రీకారం చుడితే వచ్చిన పార్టీ శ్రేణులకు యువతకు ఎంతో సహాయ సహకారాలు అందించేదని ఆమె అన్నారు. కార్యకర్తల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిందన్నారు. తన కుటుంబాన్ని సైతం ప్రజా ఉద్యమాలపై ఆసక్తి పెంచుకునేలా తీర్చిదిద్దిం దన్నారు. తొలుత లలితా దేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి లింగం ఫిలిప్, ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒంటి పులి లక్ష్మణరావు(ఓ ఎల్ రావు) మహిళా సమైక్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, జి భారతి, దాసరి దుర్గారావు, షేక్ జాన్ బి, అనగాని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

వైసీపీని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధం: కాగిత

విశాలాంధ్ర - బంటుమిల్లి : ఆంధ్రరాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తూ రాష్ట్ర ప్రజలను నరకకూపంలోకి నెట్టేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని తరిమితరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగాఉన్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పెదతుమ్మిడిలో ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రం నకు కార్యక్రమం నిర్వహించారు. కాగిత మాట్లాడుతూ జగన్ అధికారంలో కి వచ్చాక సామాన్య ప్రజలు అన్ని విధాల ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. లోకేశ్ యువ గళం పేరుతో చేస్తున్న పాదయాత్రతో జగన్ భయం పట్టుకుందన్నారు. అందుకే పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. పలమనేరు లో ... మైక్ పర్మిషన్ లేదు, సభకి అనుమతి లేదు అని అడ్డంకులు పెట్టి పాదయాత్ర ను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. మీరు ఎన్ని అడ్డంకులు పెట్టిన యువ గళం పాద యాత్ర ఆగదు అన్నారు. తెలుగుదేశం ప్రభంజనం ను ఎవ్వరూ ఆపలేరు అని కాగిత స్పష్టం చేశారు. మండల అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి వెంకన్న,గ్రామ అధ్యక్షుడు శ్రీను, పాలడుగు వెంకటేశ్వరరావు, రవి, పర్ణం సూరిబాబు, మట్టా బ్రహ్మం, మోహనరావు, భట్టు తంబి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ సానుభూతిపరుడు అప్పయ్యనాయుడు మృతి

ఫైల్ ఫోటో

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు అప్పురబోతు రాము తండ్రి అప్పురబోతు అప్పయ్యనాయుడు(92) వృద్ధాప్యం కారణంగా నగరంలోని 6వ డివిజన్ బ్రహ్మానందరెడ్డి నగర్లోని ఆయన నివాసంలో ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆయనకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన కుమారులు, కోడళ్లు కమ్యూనిస్టు పార్టీ కోసం పని చేస్తున్నారు. అప్పయ్యనాయుడు మరణవార్త తెలుసుకున్న వెంటనే సీపీఐ నాయకులతో పాటు ఇతర పార్టీల నాయకులు ఆయన నివాసానికి వచ్చి అప్పయ్యనాయుడు భౌతికకాయంపై పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళు లర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, అక్కినేని వనజ, తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోమన్, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు, డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, అధ్యక్షులు కెఆర్.ఆంజనేయులు సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఇజ్జాడ లక్ష్మి, కొడాలి ఆంనదరావు, తూనం వీరయ్య, టీడీపీ మాజీ ఫ్లోర్లీడర్ ఎరుబోతు రమణరావు, సీపీఐ 6వ డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు, సహాయ కార్యదర్శి పందిరి నూకరాజు, నాయకులు అసిరినాయుడు, భాగ్యలక్ష్మి, మహిళా సమాఖ్య నాయకులు బి.సత్యవతి, గండేటిమణికుమారి, టీడీపీ 6వ డివిజన్ అధ్యక్షులు పడాల గంగాధర్, నాయకులు మునిపోలిపల్లి, సీపీఐ 7వ డివిజన్ కార్యదర్శి పి.లక్ష్మణరావు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.వరలక్ష్మి, నాయకులు బి.మాణిక్యం,బి.శాంత, వైసీపీ నాయకులు వి.సంపత్కుమార్, సీపీఎం నాయకులు కె.చిన్నారావులతో పాటు 6, 7 డివిజన్లలో కమ్యూనిస్టు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం అప్పయ్య నాయుడుకి అంత్యక్రియలు జరుగుతాయని ఉదయం 10 గంటలకు బ్రహ్మానందరెడ్డి నగర్ నుంచి అంతిమ యాత్ర ప్రారంభమవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఘనంగా వేణుగోపాలుని కల్యాణం

గంపలగూడెం, విశాలాంధ్ర: ఎన్టీఆర్ జిల్లా గంపల గూడెం మండలం నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి మాస కళ్యాణ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి గోపాల చారి వేదమంత్రాలతో, 9 మంది దంపతులు పీటల పై కూర్చుని స్వామివారికి కన్యాదానం గావించారు దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కావూరి . శశిరేఖ, కమిటీ సభ్యులు నూకల. నాగ లక్ష్మణరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాన్సర్పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-తిరువూరు: మద్యపానం, ధూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటే క్యాన్సర్ వ్యాధి దరిచేరదని ప్రముఖ క్యాన్సర్ చికిత్స నిపుణులు శ్రావణ్ కుమార్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా ఆదివారం తిరువూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సుందరయ్య భవన్లో క్యాన్సర్ పై అవగాహన సదస్సు జరిగింది. వ్యాయామం, సరైన ఆహారపు అలవాట్లు ద్వారా క్యాన్సర్ నియంత్రించవచ్చునని, వైద్య సేవలు కూడా విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మహిళల్లో వచ్చే క్యాన్సర్ వ్యాధి కారణాలను నివారణ చర్యలను డాక్టర్ వల్లభనేని రవీంద్ర వివరించారు. జన విజ్ఞాన వేదిక ద్వారా క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. జేవీవీ ప్రతినిధులు పాపారావు, గంగాధర్, సుదర్శన్, హరికృష్ణ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర- కంచికచర్ల: మండల కేంద్రమైన కంచికచర్ల హనుమన్ పేటలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైంది. హనుమాన్ పేట పెద్ది నీడి శివపార్వతి కి చెందిన పెంకుటిల్లు లో మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇంట్లో వస్తువులు చాలా వరకు కాలిపోయాయి. అగ్ని ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వలన జరిగినదని, ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు మేర నష్టం వాటిల్లిందని అగ్నిమాపక అధికారి పూర్ణచంద్ర రావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి చెందిన ఘటన ఆదివారం విజయవాడ నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాత రాజీవ్నగర్కు చెందిన భాస్కరరావు(64) బంగారుపు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. వ్యక్తి గత పనుల నిమిత్తం తన ద్విచక్రవాహర ఎవీఎస్ రోడ్డు మీదుగా వస్తున్న సమయంలో పక్కన నుండి వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు కన్నీళ్లు తెప్పించటమే వైసీపీ ప్రగతి

విశాలాంధ్ర, ఇబ్రహీంపట్నం: పేద ప్రజలకు కన్నీళ్లు తెప్పించటమే వైసీపీ ప్రభుత్వం 44 నెలలలో సాధించిన ప్రగతి అని టీడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కొం డపల్లి మున్సిపాలిటీ పరిధిలో 11వ డివిజన్ కోటయ్య నగర్ లో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు మహిళలు ఆరోగ్యం కోసం ఆనాడు ప్రవేశపెట్టిన గ్యాస్ సిలెండర్ నేడు వాటిని కొనుగోలు చేయలేక కట్టెలు పొయ్యి పెట్టుకుని వంట చేసుకునే దుస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ ధర తగ్గిస్తే గ్యాస్ సిలెండర్ ధర తగ్గి కొనుగోలు చేయటానికి వీలుపడుతుందని అన్నారు. పెట్రోల్, డీజిల్, విద్యుత్ ధరలు పెరిగిపోవటంతో సామాన్యులు బతికే పరిస్థితి లేదని అన్నారు. అమరావతి రాజధాని పనులు జరిగితే ఉపాధి దొరికి కుటుంబాలను సంతోషంగా పోషించుకునే వాళ్లమని ప్రజలు చెబుతుంటే భాద కలిగిస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చెత్త దగ్గర నుంచి ప్రతి దానిపై పన్నులు వేసి పేద ప్రజల నడ్డి విరిచిందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని టీడీపీ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దారు నాయక్, రాష్ట్ర కార్యదర్శి జువ్వా రామకృష్ణ (రాంబాబు) టిడిపి కౌన్సిలర్లు, పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తలశిల రఘురాం సతీమణి మృతి

విశాలాంధ్ర, ఇబ్రహీంపట్నం: ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, శాసనమండలి సభ్యులు తలశిల రఘురాం సతీమణి స్వర్ణకుమారి అనారోగ్యంతో విజయవాడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి తో కలిసి గొల్లపూడి లోని వారి నివాసంలో శ్రీమతి స్వర్ణకుమారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తన భార్య శిరీష తో కలిసి నివాళులు అర్పించి, తలశిల రఘురాం ను పరామర్శించారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర, గంపలగూడెం: ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు .ఆదివారం నాడు పెనుగలను గ్రామంలో1 కోటి22 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రెండు గ్రామ సచివా లయాలు, ఆర్వో ప్లాంట్స్, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ లకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. జి శ్రీలక్ష్మి, కోట శ్యాముల్ ఎంపీడీవో పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సంగీత ప్రపంచం గొప్ప గాయనిని కోల్పోయింది

(ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర, అవనిగడ్డ : సంగీత ప్రపంచం గొప్ప గాయనిని కొల్పోయిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. సుప్రసిద్ధ గాయనిమణి వాణీ జయరాం ఆకస్మిక మరణం దిగ్భ్రాంతి పరచిందని, తన గానామృతంతో గాలిలో తేలినట్లు ఆకాశంలో విహరించినట్లు శ్రోతులను తన్మయులను చేసిన అపూర్వ గాయనీమణి, కళా తపస్వి కె విశ్వనాథ్ తన చిత్రాలలో ఆమెతో పాడించిన పాటాలు తెలుగు వారి హృదయాలు చిరస్థాయిలో నిలిచి పోయాయని, హైదరబాద్లో ఆమె పాటలు ఆమె నోట విని ఆమెను సత్కరించే అదృష్టం కలిగిందని, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆదివారం అన్నారు. సంగీత ప్రపంచం గొప్ప గాయనిని కోల్పోయిందని అన్నారు.

కళాకారులు సేవల్లో ముందుండాలి

విశాలాంధ్ర - గుడివాడ : పట్టణ కళాకారుల సంఘం సేవా రంగంలో మరింత ముందుండి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం రాత్రి స్థానిక ఎన్జీవో హూమ్లో పట్టణ కళాకారులు సంఘం ఆధ్వర్యంలో సంఘ ఉపాధ్యక్షులు, ఉపాధ్యాయులు పాము స్వామిదాస్ దంపతులను ఘన సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. స్వామిదాస్ స్వర సుధా రత్న అనే బిరుదును సంఘ సభ్యులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు నేరుసు చింతయ్య, వైద్యులు గొర్జి సత్యనారాయణ, బందారు శ్యాంకుమార్, అధ్యక్షులు కొడాలి రాజా, కోశాధికారి ఎస్ కోటేశ్వరి, సభ్యులు పివిఎన్ కృష్ణ పాల్గొన్నారు.

బాలికల చెస్ టోర్నమెంట్ ఎంపికలు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక పాటిమిద గల త్రివేణి పబ్లిక్ స్కూల్లో ఆదివారం జిల్లా అండర్ సెవెన్ ఓపెన్ గర్ల్స్ సెలక్షన్స్ చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిన్నారులకు త్రివేణి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ నిమ్మగడ్డ శివశంకర్, ప్రిన్సిపల్ నిమ్మగడ్డ శైలజాలు క్రీడాకారులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులోనే చెస్ టోర్నమెంటులో మెలకువలు నేర్చుకొని, ఆడుతున్న విధానం తమను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. చెస్లో మెలకువలు నేర్చుకుంటే మేధస్సు ఎంతగానో పెరుగుతుందన్నారు. టోర్నమెంట్లో సెలెక్ట్ అయిన విద్యార్థులు స్టేట్ లెవెల్లో పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పణికుమార్, రిఫరింగ్ నరేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బీచ్లో సింధూ స్నానాలు

విశాలాంధ్ర, మచిలీపట్నం: మాఘపౌర్ణమిని పురస్కరించుకొని సింధూ స్నానాలు ఆచరించేందుకు ఆదివారం మంగినపూడి బీచ్ కు భక్తులు విరివిగా తరలివచ్చారు. మాఘ పౌర్ణమి రోజున స్నానాల ఆచరించేందుకు ఇచ్చేందుకు భక్తులు పెద్ద ఎత్తున తెల్లవారుజాము నుండి ద్విచక్ర వాహనంలో, ఆటోల ద్వారా బీచ్ కి చేరుకోవడం జరిగింది. ఇది విశేష పర్వదినం. స్నానానికి ప్రాముఖ్యమైన మాఘమాసంలో ప్రతి రోజూ సూర్యోదయం ముందు చెయ్యలేని వారు (స్నానం అంటే సూర్యోదయాత్ పూర్వం సభక్తికంగా, విధివిధానంగా చేసే స్నానం) ఈ రోజునైనా చేయాలని ధర్మశాస్త్రోక్తి. ఈ పూర్ణిమ నాడు సముద్రస్నానం చేయడం వల్ల అందరి జీవితాల్లో ఆనందాలు విలువిరిస్తాయని వారి వారి నమ్మకాలు దృఢంగా ఉన్నాయి.అన్ని పౌర్ణమిలో కల్లా ఈ పౌర్ణమి ప్రత్యేకమైనదని భక్తుల విశ్వాసం. ఈతిథుల్లో ఏ పూర్ణిమ అయిన సంపూర్ణంగా దైవీశక్తులు దీపించే పుణ్యతిథే. ఈ తిథినాడు ఇష్టదేవతారాధన, ధ్యాన జపాది అనుష్టానాలు మహిమాన్వితమైన ఫలాన్ని ఇస్తాయి. కార్తీక, వైశాఖ మాసాలలో వచ్చే పూర్ణిమలు ఎంతో ఉత్కృష్టమైనవి. వాటిని వ్యర్థంగా గడుపరాదుని ధర్మశాస్త్రాలు చెప్తున్నాయి.

ప్రశాంతంగా స్కాలర్షిప్ పరీక్షలు

విశాలాంధ్ర, మచిలీపట్నం: ది నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ఆదివారం ఉదయం 10. నుండి మధ్యాహ్నం 01.00గం. వరకు కృష్ణా జిల్లాలోని 17 పరీక్షా కేంద్రంలలో కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెర సుల్తానాప్రశాంతంగా జరిగాయన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మచిలీపట్నం, ఉయ్యూరులోని 04 పరీక్షా కేంద్రంలను సందర్శించడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలోని 03 రెవిన్యూ డివిజన్ లలో 03 ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు పరిక్షా కేంద్రంలను సందర్శించారు. ఈ పరీక్షల్లో 3482 హాజరు విద్యార్థుల కు గాను 3304 పరీక్షకు హాజరవుగా178 గైరాజరయ్యారని ఆమెతెలిపారు. 94.89% శాతం నమోదయింది.

నారా లోకేశ్ను కలిసిన కొనకళ్ల

విశాలాంధ్ర, మచిలీపట్నం: చిత్తూరు పూతలపట్టు నియోజకవర్గంలో ఆదివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర లో పాల్గొన్న కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం 1 వార్డ్ మాజీ కౌన్సిలర్, మచిలీపట్నం కార్యాలయ కార్యదర్శి బత్తిన వెంకట మురళి దాస్ తదితరులు ఉన్నారు.

జమీదింటకుర్రులో టీడీపీ నిరసన

విశాలాంధ్ర, పెదపారుపూడి: రాష్ట్ర ప్రభుత్వ ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మండలంలోని జమీదింటకుర్రు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో, పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ఆదివారం నిరసన కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు స్థానిక అంబేద్కర్ సెంటర్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే ఇంకా 40% కల్లాలలో ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, వెంటనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో జమ అయ్యేలా చూడాలని వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాస్తి రామచంద్రరావు, నాయకులు చందులూరి విజయశంకర్, అభిమన్యుడు, స్టాలిన్, కలపాల రాజేష్ పాల్గొన్నారు.

అభయాంజనేయుని విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర, గన్నవరం: కేసరపల్లి గ్రామం లో తూర్పు వైపు శ్రీ కోదండ రామమందిరం వద్ద అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఆదివారం ఉదయం 09:14 నిముషాలకు శ్రీ కోదండ రామమందిర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.లక్షఇరవై వేల అభయ ఆంజనేయ విగ్రహానికి దాతలు మర్నిన కేశవరావు,కేశవ కుమారి బహుకరించారు.

కన్నుల పండువగా తిరుపతమ్మ కల్యాణం

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణం ఆదివారం రాత్రి 8-42 నిముషాలకు మఖానక్ష త్ర యు క్త క న్యా ల గ్న పు ష్క రాం శము లో కాకాని. గోపయ్య స్వామి. కొల్లా. తిరుపతమ్మ ల కల్యాణ మహెూత్సవం క న్నుల పండుగగా జరిగింది. స్వామి వారు అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను మేళ్ల తాళాళ్ళు మంగళ వాయి ద్యాలతో ఊ రేగించారు. తిరుపతమ్మ వంశీకులు కొల్లా. రాజశేఖర్ అపర్ణ దంపతులు. గోపయ్య స్వామి వంశీకులు కాకాని. రంజిత్ కుమార్. నిషి త దంపతులు ఆలయ చై ర్మన్ ఇంజం. కేశవరావు. దంపతులు.ఈ ఓ. జి వి డి ఎన్. లీలా కుమార్ దంపతులు కల్యాణ పిట్ట ల పై కూర్చునారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ సామినేని. ఉదయభాను. విమలభా ను. దంపతులు పట్టు వస్త్రా లు సమర్పించి పీఠలపై కూర్చున్నారు. అనిగండ్ల పాడు అమ్మ వారి పుట్టింటి త రుపున కొల్లా. శ్రీనివాస ర రావు. అమ్మ వారికి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం లో పాల్గొన్నారు. ఏసీపీ నాగేశ్వర రెడ్డి దంపతులు కళ్యాణం లో పాల్గొన్నారు.సర్పంచ్ వేల్పుల. పద్మ కుమారి. రవికుమార్ దంపతులు కళ్యాణం లో పాల్గొన్నారు. వేదపండితులు చిట్టి చంద్రశేఖర్ శర్మ. ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయి న. వెంకటరమణ. ఆలయ పురోహితులు శివరాం బోట్ల. ఆంజినేయ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు.నందిగామ ఆర్ టీ ఓ రవీంద్రరావు కూడ పాల్గొన్నారు.డిసి పి మేరీ ప్రశాంతి సూసినలా మేర నందిగామ డివిజన్. ఏసీపీ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సీఐ నాగమురళి పర్యవేక్షణ లో స్థానిక ఎస్ ఐ. హరి ప్రసాద్. జగ్గయ్యపేట.ఎస్ ఐ. రామారావు.వత్సవాయఎస్ ఐ అభిమాన్యూ.చిల్ల కల్లు ఎస్ ఐదుర్గా ప్రసాద్.లు బందోబస్త్ నిర్వహించారు. దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ వై కుంటరావు. ఎ ఇ రాజు. ఏ ఈ ఓ లు ఉమా పతి. కొండల రావు. లు కల్యాణ ఏర్పాట్లు పర్యవేక్షి %శీ% చారు. డాక్టర్. ఇందిరా ఆధ్వర్యంలో అమ్మ వారు స్వామి వార్లను దర్శించు కునేందుకు వచ్చిన భక్తులకు వైద్యా సే వలు అందిస్తున్నారు.పంచాయతీ ఈ ఓ శ్యామ్ కుమార్. సర్పంచ్ వేల్పుల. పద్మ కుమారి. ఎంపిడిఓ ప్రసాద్ ఆధ్వర్యంలో పారీ శుధ్య పనులు చే పటారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కోట. లక్ష్మి కళ్యాణి.ఎం పి డి ఓ. ప్రసాద్. మండల స మై ఖ్య అధ్యక్షురాలు. కాకాని. పద్మ. వైసీపీ నాయకులు గుడపాటి. శ్రీని వాసరావు.కొల్లా. రఘు రామ య్య. మైనింగ్ కార్పొరేషన్ డై రెక్ట్ బత్తుల. రామారావు. పూసల కార్పొరేషన్ డై రెక్టర్ చేని. కుమారి.తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రాన్ని తరలించొద్దు

52వ రోజుకు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడు లోని కొనసాగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. వీరులపాడులో నిర్వహిస్తున్న రిలే దీక్షలు ఆదివారం 52వ రోజుకు చేరాయి. వారు మాట్లాడుతూ, మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ నిరసనను రోజు రోజుకి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కోట జగన్మోహిని,పెసరమిల్లి మమత,కొడాలి విజయ, కోప్పూరి నిర్మల, పీ వెంకటమ్మ పాల్గొన్నారు.

సంగీత దర్శకుడు ప్రేమ్ జీకి

'లలిత మధుర స్వర శిల్పి' బిరుదు ప్రదానం

విశాలాంధ్ర, విజయవాడ కల్చరల్ : సాహిత్యానికి తగిన రాగంతో ఆ భావాన్ని శ్రోతల హృదయాలకు హత్తుకునేలా స్వరాన్ని సమకూర్చి హర్షధ్వానా లందుకున్న స్వరమెరుపు జక్కుల ప్రేమ్ జీ కి లలిత మధుర స్వర శిల్పి బిరుదు ప్రదానం జరిగింది. సినీ నంది అవార్డు స్వీకర్త, లలిత,సినీ సంగీత దర్శకుడు,ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేసిన లలిత సంగీత స్వర నిర్దేశకుడు ప్రేమ్ జీ 90వ వసంతంలోకి అడిగిన సందర్భంగా మహానటి సావిత్రి కళాపీఠం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం, శ్రీ మురుగా చారిటబుల్ ట్రస్ట్, సువర్ణమణి రిథమ్స్,పల్లెకొండ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఫిలిం ఛాంబర్స్ హాలులో ఆహుతుల హర్షధ్వానాల మధ్య ఆయన ఈ బిరుదును అందుకున్నారు. పర్యవేక్షణ కొప్పుల అశోక ఆనంద్ చేయగా అతిథులుగా బివి వీరభద్రరావు,అనంత హృదయరాజు,డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి,డేవిడ్ రాజు,ఎం జోషి,శ్రీనివాసరావు,వి రామశంకరరావు తదితరులు విచ్చేసి ప్రేమ్ జీ స్వర మేథస్సును, పటిమా ఝరిని శ్లాఘిస్తు ప్రసంగించారు.

హ్యాండ్ బాల్ అసోసియేషన్ పేరుతో

పోటీలు నిర్వహిస్తే చర్యలు

విశాలాంధ్ర, గన్నవరం: హ్యాండ్ బాల్ అసోసియేషన్ తమ పేరు తో రిజిస్ట్రేషన్ అయి ఉన్నదని, కొందరు అసోసియేషన్ పేరు ను ఉపయోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కృష్ణా జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది తిరివీధ వెంకయ్య తెలిపారు. సింధూర అపార్ట్మెంట్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక ముందు ఎవ్వరైనా కృష్ణా జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ పేరుతో ప్రకటనలు ఇవ్వటం, పోటీలు నిర్వహించటం చేస్తే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రతిభావంతులైన ఉత్తమ హ్యాండ్ బాల్ క్రీడాకారులను వెలికితీసి ప్రోత్సాహించటానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెంకయ్య తెలిపారు. తమ సంఘం రాష్ట్రంలో సత్యనారాయణ రాజు నాయకత్వం లో పనిచేస్తున్న రాష్ట్ర సంఘానికి అనుబంధంగా పనిచేస్తుంది. రాష్ట్ర సంఘం క్రీడా ప్రాధికార సంస్థ గుర్తించబడిన సంఘం అని, స్పోర్ట్స్ కోట వెరిఫికేషన్ , శాప్ లీగ్ పోటీలు గోవా లో జరగపోయే జాతీయ క్రీడలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్విహించిన సమావేశం లో కూడా సత్యనారాయణ రాజు నాయకత్వంలో పనిచేస్తున్న సంఘమే పాల్గొన్నదని చెప్పారు. త్వరలో జాతీయ స్థాయి పోటీలకు సంబంధించి రాష్ట్ర స్థాయి జూనియర్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించటం జరుగుతుంది అని వెంకయ్య తెలిపారు. కృష్ణాజిల్లా హ్యాండ్ బాల్ సంఘాం కార్యనిర్వహక కార్యదర్శి డి.యన్.రాజు, ఉపాధ్యక్షుడు నక్కా దేవశేషు, జిల్లా అసోసియేషన్ సభ్యులు టి.స్వామి, పి.శివ నాగరాజు, పి.కిష్ణ కాంత్, మణికంత, హేమసుందర్, పి.శ్రీనివాసరావు,జాయింట్‌సెక్రటరీ వి.గణేష్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధితో బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విద్యాభివృద్ధి ద్వారా బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని పలువురు వక్తలు సూచించారు. కోపా(కాపు అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ ఎయిడ్ ఫర్ పూర్) సంస్థ స్థానిక వికాస్ డిగ్రీ కళాశాలలో ఆదివారం ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించింది. ఇండియన్ బ్యాంకు ఒంగోలు చీఫ్ మేనేజర్ దాసరి రామారావు, కాపుసంఘం జిల్లా ప్రముఖులు పసుపులేటి శ్రీనివాసరావు, సుంకర ఆంజనేయులు, దాకారపు శ్రీనివాసరావు, అడపా శ్రీనివాసరావు, తోట లక్ష్మమ్మ, వికాస్ విద్యాసంస్థల చైర్మన్ ఎన్.నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఇటీవల మృతి చెందిన ట్రస్టు సభ్యులు పసుపులేటి సత్యనారాయణ, తోట మల్లిఖార్జునరావులకు నివాళులర్పించారు. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఎరుబండి వెంకట కృష్ణారావు, తుంగల నరేంద్రబాబు సంస్థ ఆవిర్భావం నుంచి విద్యార్థులకు అందజేస్తున్న బహుమతులు, సంస్థ అభివృద్ధికి వ్యవస్థాపకుడు డా.బండి గోపాలరావు, తులసీ సంస్థల అధినేత తులసీ రామచంద్రప్రభు చేసిన కృషిని వివరించారు. 205మంది విద్యార్థులకు రూ.7,02,500 నగదును అందజేశారు. అనంతరం నర్సిరెడ్డిని కోపా సభ్యులు సన్మానించారు.

అంబేద్కర్‌కు బీఎస్పీ నేతల నివాళి

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: డా.బీఆర్.అంబేద్కర్‌కు ఆదివారం బీఎస్పీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఆపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాయాత్ర విస్సన్నపేటలో కొనసాగింది. దీనిలో భాగంగా స్థానిక అంబేద్కర్ కూడలిలోని విగ్రహానికి పూలమాలలు వేసి, తిరువూరుకు తరలివెళ్లారు. ఆపార్టీ నేతలు ఎల్.వందనకుమార్, గంగవరపు దేవా, ఆడుమిల్లి మల్లయ్యస్వామి, స్థానిక దళితసంఘాల నేతలు ఎన్.సూరిరాజు, పి.ధనరాజు, మేదా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారునికి ప్రశంసలు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: పట్టణానికి చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కె.శ్యాం రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచి, ప్రశంసలు పొందారు. రాష్ట్రస్థాయిలో బాడ్మింటన్ పోటీలకు జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక నిర్వహించగా, శ్యాం ఎంపికయ్యారు. కడపలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలవటమే కాక, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందారు. కడప బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.సింగం భాస్కరరెడ్డి శ్యాంను అభినందించి, ట్రోఫీ, ప్రశంసాపత్రం బహుకరించారు. పలువురు క్రీడాకారులు అతనిని అభినందించారు.

ద్విచక్ర వాహనానికి నిప్పు

విశాలాంధ్ర-వీరులపాడు: గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన వీరులపాడు మండలం గూడెం మాధవరం గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. టీడీపీ నాయకుడు గద్దె వెంకటేశ్వర రావు శనివారం రాత్రి తన ఇంటిముందు ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేయగా గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించగా వాహనం పూర్తిగా దగ్ధమైంది.

టిడ్కో ఇళ్లు స్వాధీనపర్చండి

సీపీఐ నగర కార్యదర్శి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ 18 వ డివిజన్ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు టిడ్కో , జగనన్న ఇళ్ల లబ్ధిదారులుకు ఇళు మంజూరు చేయాలని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తమ్మిన పోతురాజు వీధిలో పార్టీ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పేదలు ఇళ్ల కోసం డబ్బులు డిపాజిట్ చేశారని చెప్పారు. వీరికి టిడ్కో ఇళ్లు నిర్మించటం జరిగిందన్నారు.

వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయినా ఇళ్లు మంజూరు చేయలేదన్నారు. నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య మాట్లాడుతూ ఈ నెల 22న మహాధర్నా కార్యక్రమానికి లబ్ది దారులు అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. 18వ డివిజన్ కార్యదర్శి అంబడిపూడి మోహన్ కుమార్, గుంజా క్రాంతి కుమార్, పాశం ఆంజనేయులు, షేక్.నజీర్, వేముల శ్రీను, షేక్ బాబులాల్, దారా మల్లేశ్వరరావు, ఉస్తేల రాహేల్ బాబు, మేడిబోయిన.వెంగళరావు, దారా.దాసు, గుంజా.గోపాలం, దేరంగుల.రాజు, హుస్సేన్ యుపి, ఎం.మణి తదితరులు పాల్గొన్నారు.

16వ డివిజన్‌లో...

జగనన్న కాలనీ ఇల్లు, టిడ్కో ఇళ్ల సాధన కోసం ఫిబ్రవరి 22న విజయవాడలో జరుగు మహాధర్నా జయప్రదం చేయాలి అని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పటమట రామలింగేశ్వర నగర్ 16 డివిజన్‌లో ప్రచార యాత్రలో పాల్గొన్న సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు మాట్లాడుతూ టిడ్కో గృహాల కోసం ప్రభుత్వాన్ని డబ్బులు చెల్లించిన లబ్ధిదారులందరికీ అన్ని వసతులతో గృహాలను అందించాలని డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం ఇస్తున్న లక్ష 80 వేల రూపాయలను 5 లక్షలకు పెంచి లబ్ధిదారులను ఆదుకోవాలన్నారు. ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ అసంపూర్ణంగా మిగిలిపోయిన టిడ్కో గృహాల సముదాయాల్లో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారయని గృహప్రవేశాలు జరగకుండానే అవి శిథిలవస్థకు చేరుతున్నాయని కొన్ని కోట్ల రూపాయల ప్రజాధనం నిరుపయోగం అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి లబ్ధిదారులకు గృహాలను అందించాలని కోరారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ లబ్ధిదారుల పక్షాన నిలబడి పోరాటాలు మరింత ఉధృతం చేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 15, 16 డివిజన్లను కార్యదర్శి దోనేపూడి సూరిబాబు ,9 14 డివిజన్ కార్యదర్శి లంక ప్రసాద్, గఫూర్ ఖాన్, నడకుదుటి అంకరాజు,ఎ. మధుసూదన్ రావు,లంక శ్రీ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

59వ డివిజన్...

సీపీఐ 59వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో టిడ్కో, జగనన్న ఇళ్ల లబ్ధిదారులను కలసి అర్జీలు సేకరించారు. సింగనగర్ ప్రాంతంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో స్థానిక నాయకులు తమ్మిన దుర్గ, ఎస్కే సుభాని , కంది ఆదినారాయణ, ఎస్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

తీరు మారకుంటే మూల్యం తప్పదు: సీపీఐ

జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 లక్షలు అందజేయాలని డిమాండ్

విశాలాంధ్ర - విజయవాడ(చిట్టినగర్): టిడ్కో ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని, జగనన్న ఇళ్లకు రూ.1.80 వేలకు బదులు రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. చాలా డివిజన్లలో ఆదివారం డిడ్కో జగనన్న ఇళ్ల లబ్ధిదారుల సంతకాలు సేకరించారు. సీపీఐ 48 వ డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో సాధుజాను వీధి తదితర ప్రాంతాలలో లబ్ధిదారుల సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. నగర కార్యవర్గ సభ్యులు డీవీ రమణబాబు మాట్లాడుతూ, రాష్ట్రం లో వైసీపీ పాలనా దారుణంగా ఉందని అన్నారు. లబ్ధిదారులకు ఉపయోగ పడని పట్టాలు ఇచ్చి, 35 వేలు డబ్బులు కట్టకపోతే డ్వాక్రా బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులు జమ చేసుకుంటామని వాలంటీర్స్ ద్వారా బెదిరించడం దుర్మార్గం అన్నారు. మౌలిక సౌకర్యాలు కల్పించకుండా ఇళ్ల నిర్మాణాలు ఎలా పూర్తి చేస్తారని నిలదీశారు. ప్రభుత్వ తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విజయవాడలో ఈ నెల 22న నిర్వహించే మహా ధర్నా కార్యమానికి లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. డివిజన్ కార్యదర్శి ఎస్ వి రమణ, కమిటీ సభ్యులు బెవర శ్రీనివాసరావు, తొత్తిడి స్వామి నాయుడు, కుడిగంటి సత్యనారాయణ, కోరికాని నీలంనాయుడు, కోరికాని రామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో 51 వ డివిజన్‌లో లబ్ధిదారుల సంతకాల సేకరణ కార్యక్రమం గండు పాండు ఇంటి వద్ద జరిగింది. నేతలు మాట్లాడుతూ టిడ్కో, జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో సంతకాలు సేకరిస్తున్నాం అని తెలిపారు. సీపీఐ డివిజన్ కార్యదర్శి దాశిన నారాయణరావు, దుర్గాసి రమణమ్మ, సింగరాజు సాంబశివరావు, దత్తు శ్రీనివాసరావు, పీత రాజు, కట్టా రాము, గంధం సత్యనారాయణ, రమేష్, మధు పాల్గొన్నారు.

53 వ డివిజన్‌లో లబ్ధిదారుల సంతకాల సేకరణ జరిగింది.సీపీఐ నేత కొట్టు రమణారావు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వంలో జగనన్న సొంత ఇంటి కల అందని ద్రాక్ష పండులా మారిందన్నారు. లబ్ధిదారుల నుండి రూ 25 వేలు, 50 వేలు, లక్ష రూపాయలు చొప్పున డబ్బులు కట్టించుకుని నేటి వరకు ఇల్లు కేటాయించలేదని విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఇల్లు లేని నిరుపేదల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసినా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. సిపిఐ కేంద్రకమిటీ పిలుపులో భాగంగా ఈనెల 22న అందుకే రాష్ట్రవ్యాప్తంగా మహా ధర్నా నిర్వహిస్తు న్నట్టు చెప్పారు. సీపీఐ నగర కార్యవర్గ సభ్యుడు , డివిజన్ పార్టీ ఇంచార్జి కొట్టు రమణారావు , డివిజన్ కార్యదర్శి బియ్యపు కృష్ణారావు, డివిజన్ మహిళా సమైక్య కార్యదర్శి బి ఝాన్సీ లక్ష్మి, డివిజన్ యువజన సమైక్య సభ్యులు కాకాని జనార్దన్ రెడ్డి, బి పండు, తదితరులు పాల్గొన్నారు.

నిష్కలంక మాతకు నీరాజనం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేవునితల్లి అయిన పవిత్ర కన్య మరియ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులచేత నిష్కళంక మాతగా వర్ధిల్లుతూ నీరాజనాలు అందుకుంటుందని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. గుణదల మాత మహోత్సవాల నవదిన ప్రార్ధనలలో భాగంగా ఆదివారం సాయంత్రం. 6వ రోజు నవదిన ప్రార్ధనలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు సందేశమిస్తూ మరియమాత ప్రార్ధన సహాయంతో భక్తులమైన మనం దేవుని చేరుకోవచ్చునని తెలిపారు. హెరాల్డ్స్ ఆఫ్ గుడ్ న్యూస్, ఆంధ్ర ప్రావెన్స్ ప్రావెన్షియల్ రెవ. ఫాదర్ బత్తుల జయరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన భక్తులకు సందేశమిస్తూ గుణదలమాత కతోలిక క్రైస్తవ పుణ్యక్షేత్రం అయినప్పటికీ ఇక్కడ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మిళితమైన సంస్కృతి స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. మరియ తల్లి దండిగా, నిండుగా మనపై కురిపిస్తుంది కాబట్టి నిత్యం గుణదల మాత పుణ్యక్షేత్రానికి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి అనేక మేలులు పొందుతున్నారని చెప్పారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు మాట్లాడుతూ. గుణదలమాత తిరునాళ్ళకు కొద్దిరోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో యాత్రకులు కోసం చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అంతకు ముందు పుణ్యక్షేత్రం ప్రధాన దేవాలయం నుండి మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు, ప్రొవిన్షియల్ ఫాదర్ బత్తుల జయరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఎస్ఎస్ఎస్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు తదితర గురువులు 'దివ్య సత్ప్రసాదం'తో కొండపై మరియమాత వద్దకు చేరుకున్నారు. అనంతరం మరియమాత వద్ద "గురువులు సమిష్టి దివ్యపూజాబలి" సమర్పించారు. 6వ రోజు నవదిన ప్రార్ధనలకు ఆదివారం సెలవురోజు కావటంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు వెల్లువలా తరలివచ్చారు. దీనితో గుణదల మాత పుణ్యక్షేత్ర ప్రాంగణం కొండమార్గాలు భక్తులతో కళకళలాడాయి. పెజ్జోనిపేట, జోజీనగర్, గన్నవరం తదితర విచారణల నుండి వచ్చిన భక్తులు, గురువులు ప్రపంచ శాంతి.. హింసావాదుల పరివర్తన కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు, వికార్ జనరల్ ఫాదర్ యం. గాబ్రియేలు, ఎస్ఎస్సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్రాజు, ఫాదర్ యం. చిన్నప్ప తదితర గురువులు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల దిగ్బంధం విజయవంతం చేయండి

విశాలాంధ్ర, వీరులపాడు: ఎస్సీ వర్గీకరణ కు హామీ ఇచ్చి నెరవేర్చకుండా మాదిగలను బిజెపి పార్టీ మోసం చేసిందని మహాజన సోషలిస్టు పార్టీ నెల్లూరు జిల్లా ఇన్చార్జ్ గొల్లపల్లి శ్రీనివాస్ పేర్కొన్నాడు. వి అన్నవరం గ్రామంలో గ్రామ కమిటీ సమావేశం గ్రామ అధ్యక్షుడు వడ్లకుంట గాంధీ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, నేటి వరకూ నెరవేర్చకుండా కేంద్రం మాదిగలను మోసం చేసిందని,దీనికి నిరసనగా ఈ నెల 13న మందకృష్ణ నాయకత్వంలో విజయవాడ నుంచి హైదరాబాద్ వరకు జాతీయ రహదారుల దిగ్బంధంకు పిలుపునిచ్చినట్టు చెప్పారు. మాదిగల సత్తా చూపెట్టాలని బిజెపి పార్టీతో తాడోపేడో తేల్చుకునేందుకే ప్రతి ఒక్కరు రోడ్ ఎక్కాలని ఆయన కోరారు. మహాజన సోషలిస్ట్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కో కన్వీనర్ మంద పిచ్చయ్య, ఎమ్మార్పీఎస్ వీరులపాడు మండల కోశాధికారి మంద హరీష్ ,మాజీ గ్రామ అధ్యక్షుడు మారాబత్తుల వెంకట్రావు, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పథం భావిపౌరులదే

విశాలాంధ్ర-విజయవాడ: భవిష్యత్తులో పర్యావరణం, సామాన్య ప్రజాజీవితం అస్తవ్యస్తం అయ్యే సంకేతాలు ఎక్కువవుతున్న నేపథ్యంలో రానున్న ఈ ఆటుపోట్లకు, భావిపౌరులు ఆరోగ్యకర అలవాట్లు, జాగ్రత్తలు అలవర్చుకోవటం అత్యంత ఆవశ్యకం అని ప్రముఖ పర్యావరణవేత్త, అవార వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ అజయ్ కాట్రగడ్డ పిల్లలకు పిలుపునిచ్చారు. మాఘమాస పౌర్ణమి వేకువనే కృష్ణానదీ తీరాన రాజధాని గ్రామపరిసరాలలో జరిగిన ప్రకృతిలో పిల్లల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నదీతీరం పరుగును, ఇటీవల ఈతశిక్షణ పూర్తి చేసిన పెదవడ్లపూడి నుండి వచ్చిన సాధారణ గృహిణి రాధిక, స్విమ్మర్ భార్గవి ప్రారంభించారు. ఆటపాటల పిమ్మట నదీ నిడివి ఈత కార్యక్రమం ఆత్మారాం ఆరంభించారు. ఉపాధ్యాయురాలు షరన్ సమన్వయం చేశారు. ప్రతి ఆదివారం నిరంతరం జరిగే ఈ "ప్రకృతిలో పిల్లల" శిక్షణలో పాల్గొనే ఆసక్తి గల తల్లిదండ్రులు 9494126812 లో పేర్లు నమోదు చేసుకొనగలరని నిర్వాహకులు తెలిపారు.

'చావా' కుటుంబానికి దేవినేని ఉమా పరామర్శ

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలో మున్నలూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త లారస్ ల్యాబ్స్ అధినేత చావ సత్యనారాయణ మాతృమూర్తి చావ తులసమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మున్నలూరు గ్రామంలో చావ సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తంగరాల సౌమ్య, స్థానిక ఎంపీ కేశినేని నాని తల్లి గారైన కేశినేని ప్రసూనాంబ, మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, జనసేన పార్టీకి చెందిన అంజి బాబు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల కోల్డ్ స్టోరేజ్ సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామానికి చెందిన పప్పుల గోపయ్య (32) కంచికచర్ల నుండి ద్విచక్ర వాహనంపై కోటికలపూడి వెళుతుండగా నక్కలంపేట క్రాస్ రోడ్ వద్ద ఎదురుగా వస్తున్న కారు గోపయ్య ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో గోపయ్య కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాల పాలయ్యాడు. సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ నాగేంద్ర కుమార్ క్షతగాత్రుడిని 108 వాహనంలో విజయవాడ తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు స్వాధీనం చేసుకుని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

8 నుంచి అవులియా బాబా ఉరుసు ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : హిందూ, ముస్లింలు ఐక్యంగా ఆరాధించే హజరత్ కాలే మస్తాన్ షా అవులియా బాబా 131 వ ఉరుసు ఉత్సవాలు ఈ నెల 8 నుంచే ఘనంగా ప్రారంభం కానున్నాయి. గుంటూరులో ఈ నెల 8 నుంచి 12 వరకు అత్యంత వైభవంగా జరిగే ఉరుసు ఉత్సవాలకు రావాలని జగద్గురువులు మస్తాన్ బాబా దర్గా అనువంశిక ధర్మకర్త రావి రామ్మోహన్ రావు కోరారు. ఆదివారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో రామ్మోహన్ మాట్లాడుతూ హిందూ, ముస్లింలు ఐక్యంగా ఆరాధించే దైవం మస్తాన్ బాబా అని చెప్పారు. ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఫిబ్రవరి 8న చాందిని అలంకరణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, అదే రోజు రాత్రి 11 గంటలకు సందల్ ఊరేగింపు వేలాది మంది భక్తులతో కొనసాగుతుందని వివరించారు. 9న సాయంత్రం 4 గంటలకు గంధం పంపిణీ, 5 గంటలకు దీపారాధన జరుగుతాయని చెప్పారు. 10న రాత్రి 10 గంటలకు గ్యార్మి షరీఫ్ ఉంటుందన్నారు. 11న ఫకీర్లకు అన్నదానం, శేష వస్త్రాలు అందజేయడం వంటివి చేస్తామన్నారు. ఉత్సవాల్లో చివరి రోజైన 12న బాబా కుర్చీని యథాస్థానంలో ఉంచడంతో ముగుస్తాయని తెలిపారు. ఉరుసు ఉత్సవాలు మేళతాళాలు, కనక తప్పెట్లు, నౌబత్ ఖానాలు, కాసా, బుట్ట బొమ్మలు, కోలాటాలతో కన్నుల పండువగా జరుగుతాయని ధర్మకర్త రామ్మోహన్ రావు వివరించారు. ఉత్సవాలు జరిగినన్ని రోజులు ఆ ప్రాంతంలో వైద్యులు అందుబాటులో ఉంటారని, ఉచిత ప్రథమ చికిత్సలతో పాటు ఉచితంగా మందుల పంపిణీ, నిత్యం అన్న సంతర్పణ ఉంటాయని తెలిపారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని, వేలాదిగా వచ్చి సందర్శించుకోవాలని ధర్మకర్త రావి రామ్మోహన్‌రావు, ఆయన సతీమణి రావి దూండేశ్వరి ఆహ్వానించారు.

తెలుగు మీడియం విద్యార్థులకు సివిల్స్ ర్యాంకు సాధనకు కృషి

విశాలాంధ్ర-విజయవాడ (ఎడ్యుకేషన్) : గ్రామీణ ప్రాంతాలకు చెందిన తెలుగు మీడియం విద్యార్థులకు కూడా ఐఎఎస్ గా తీర్చిదిద్దడంలో శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి విశేష కృషి చేస్తుందని, ఎంతో మందికి ర్యాంకులు వచ్చే విధంగా కృషి చేస్తున్నందుకుగాను గ్లోబల్ ఇండియా ఫోరమ్ అవార్డు సాధించినట్లు అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్ చంద్ర తెలిపారు. ఎం.జి. రోడ్డులోని శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి నందు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ ఇండియా ఫోరమ్ ఆధ్వర్యంలో ఎక్సలెన్స్ - 2023 అవార్డులను వివిధ రంగాలలో నిష్ణాతులకు అందచేశారన్నారు. అందులో భాగంగా ఐఎఎస్లో అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నందుకుగాను తమ సంస్థకు రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు తెలిపారు. నోవాటెల్ హోటల్లో ఈనెల 4వ తేదీన జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అందచేశారని తెలిపారు. గత మూడు, నాలుగేళ్లుగా శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి గ్రామీణ ప్రాంతాలకు చెందిన తెలుగు మీడియం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి సివిల్స్ ర్యాంకు వచ్చే విధంగా శిక్షణ అందించినట్లు తెలిపారు. అలాగే ఇటీవల గ్రూప్ -1 ఫలితాలలో తమ అకాడమి విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించినట్లు తెలిపారు. ప్రతి ఏటా యుపిఎస్ సి సివిల్స్ లో జాతీయ స్థాయి ర్యాంకులను శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమీ సాధిస్తుందని తెలిపారు. బెస్ట్ అకాడమి అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉ ందని, తనపై బాధ్యత మరింత పెరిగిందని రానున్న కాలంలో సివిల్స్ మరింత స్థాయిలో ర్యాంకులు సాధించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

"ఖేలో ఇండియా"లో ముఖేష్‌కు బంగారు పతకం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుండి మధ్య ప్రదేశ్లోని భోపాల్ లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో రాష్ట్రానికి చెందిన ముఖేష్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 574 పాయింట్స్ సాధించి టాప్ 8 షూటర్స్ ఫైనల్స్ 8 ప్లేస్లో అర్హత సాధించాడు. టాప్ 8 మెంబర్స్ ఫైనల్స్ లో ముఖేష్ 8 వ నెంబర్ నుండి పుంజుకొని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని ఆంధ్ర రాష్ట్రానికి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా బంగారు పతకం సాధించిన ముఖేష్‌కు రాప్ ప్రెసిడెంట్ సలలిత్, శెక్రటరీ రాజ్ కుమార్, అకాడమీ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు, పలువురు అభినందనలు తెలిపారు.

తిరుపతమ్మ పెద్ద తిరుణాళ్ళ ప్రారంభం

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ పెద్ద తిరుణాళ్ళ ఐ దు రోజుల పాటు అత్యంత వై భ వంగాజరగనున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం అ ఖండ జ్యోతి స్థాపనతో వై భవంగా ప్రారంభ మ య్యా యి. ఆలయ ఈ ఓ.జీవిడి ఎన్. లీలా కుమార్, చై ర్మన్ ఇంజం కేశవరావు లు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాలు ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలనుండి వేలాదిగా తరలి వచ్చిన దీక్ష స్వాములు తమ ఇరు ముడులను అమ్మ వారికి సమర్పించారు. స్థానిక శంభు లింగేశ్వర స్వామి శివా లయం లో ప్రధాన పూజారి మర్రే బోయి న వెంకటరమణ ఆధ్వర్యంలో ఇరుముడి సమర్పిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. తిరుపతమ్మ అడి టోరి యం లో అన్న దాన కార్యక్రమాన్ని ఆలయ చై ర్మన్ , ఈ ఓ , ఈ ఈ వై కుంట రా వు, తహసీల్దార్ కోట లక్ష్మి కళ్యాణి, జగ్గయ్యపేట సీఐ నాగమురళి, ఎస్ ఐ హరి ప్రసాద్, పురోహితులు శివరం బట్ల ఆంజినేయ శర్మ ప్రత్యేక పూజలు జరిపి ప్రారంభించారు.

భక్తులతో కిటకిట : దీక్ష స్వాములు సుమారు 30 వేల మందికి పైగా గ్రామం లోకి ప్రవేశం చటం తో వీధులన్ని కిటకిటలాడాయి. శంభు లింగేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి దప్పు మేళాలతో ఊ రేగింపుగా ఆలయం లోకి ప్రవేశించి అమ్మవారిని దర్శించు కుని తిరుముడులు సమర్పి ంచారు.

పట్టు వస్త్రాలు...

గోపయ్య స్వామి తిరుపతమ్మ , సహదేవ తా మూర్తుల కు నందిగామ పట్టణ సిఐ సతీష్ సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అన్న దానం కు రూ.50 వేలు విరాళం గా ఆలయ అధికారుల కు అందజేశారు.

ఘనంగా మాఘపూర్ణిమ

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : శ్రీశ్రీశ్రీ గురు విశ్వ స్ఫూర్తి గురుదేవుల దివ్య ఆశీస్సులతో స్ఫూర్తి కుటుంబం ఆంధ్రప్రదేశ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామాలయం ఫంక్షన్ హాల్ నందు మాఘ పూర్ణిమ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తక్షశిల విద్యాలయం కరెస్పాండెట్ నామన ఉమా మహేశ్వర రావు , సభ్యాధ్యక్షులు గా వ డ్డే ల్లి. శ్రీనివాసరావు , వక్తలుగా ముక్కా సత్యనారాయణ , అఖిలాండేశ్వరి , ఉన్నం పావని. విశ్వ స్ఫూర్తి గురువుగారి సిద్ధాంతం ఆచరణ వేదాంతం, ధ్యాన మనో ప్రస్థానం వంటి అంశాలపై ప్రసంగించారు.

విశ్వ స్ఫూర్తి దివ్య సందేశాన్ని స్ఫూర్తి ట్రస్ట్ సభ్యులు పసుపులేటి నారాయణ రావు చదివి వినిపించారు. గురు పీఠ నిర్వాహకులు బి.వినాయక రావు, మైనేని రాజేంద్ర ప్రసాద్ , షేక్ ఖాసిం పాల్గొన్నారు.